క్లుప్తంగా

కల్పవృక్ష వాహనోత్సవం



తల్లాడ: స్థానిక హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కల్పవృక్ష వాహనోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ఆలయం వద్ద నుంచి కల్ప వృక్ష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దివి సీతారామచార్యుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, విష్వక్సేనారాధనం, పుణ్యాహవచనం, నిత్యహోమం, బలిహరణ, ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సత్తుపల్లి, దమ్మపేట, అన్నపురెడ్డి మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు శ్రీకనకదుర్గాదేవి ఆలయ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్ తెలిపారు.

నివాళి

చింతకాని: మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో టీడీపీ నాయకులు వంకాయలపాటి చిన్న సీతయ్య గురువారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీవీసీ గ్రూప్ అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, జీహెచ్ఎంసీ డైరెక్టర్ వంకాయలపాటి మమత, టీడీపీ ఖమ్మం పార్లమెంట్ మాజీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, మండలాధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు నన్నక రామారావు, నాయకులు నన్నక గోపాలరావు, శ్రీనివాసరావు, రాంబాబు, లచ్చయ్య, రమేష్, గురిజాల హనుమంతురావు, వెంకట్రామయ్య, సత్యనారాయణ, శ్రీను, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, బస్వయ్య, కంభం వీరభద్రం, ముత్తిని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



ఏన్కూరు: మండలపరిధిలోని తూతకలింగన్నపేటలో చింతనబోయిన కావ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి బొర్ర తిరుపతయ్య బుధవారం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాబా ఆలయంలో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, ఎర్రుపాలెం, భీమవరం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో బాబా వారికి గురువారం భక్తులు పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు, కర్పూర హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి



మధిరలో పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

మధిర: మధిర పట్టణంలో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. సీపీఎం మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వంద పడకల ఆస్పత్రి నుంచి పాత ఆస్పత్రి వరకు గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వందపడకల ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎందుకు ప్రారంభించటం లేదని ప్రశ్నించారు. ఆస్పత్రిని ప్రారంభించాలని చేస్తున్న ఆందోళనకారులపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు తగదన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, నాగేశ్వరరావు, దివ్వెల వీరయ్య, మందా సైదులు, మురళి, మద్దాల ప్రభాకర్, రాధాకృష్ణ, ఓట్ల శంకర్‌రావు, నాయుడు శ్రీరాములు, గౌరరాజు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి.. హై లెవల్ కష్టాలే..

లో లెవల్ బ్రిడ్జిలతో అవస్థలు
- వర్షాకాలం వస్తే ఏటా తిప్పలే
- బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



కందుకూరు - దుద్దెపూడి గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న ఉప్పవాగు (ఫైల్)

వేంసూరు: వానాకాలం వస్తే చాలు లో లెవల్ వంతెనతో ప్రజలు ఏళ్ల తరబడి వెతలు పడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. వర్షం వస్తే చాలు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది. అధికారులకు పాలకులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునేవారే కరువయ్యారు.

ఉప్పు వాగుతో తిప్పలే..

మండల పరిధిలోని కందుకూరు, దుద్దెపూడి గ్రామాల నడుమ తుంగా వారి కాలనీ సమీపంలో ఉన్న ఉప్పువాగు లో లెవల్ బ్రిడ్జితో ఏటా ఇబ్బందులు పడుతున్నారు. సత్తుపల్లి నుండి కుందుకూరు మీదగా వెంకటపురం వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టిన ఉప్పు వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో దుద్దెపూడి, కందుకూరు గ్రామాల మధ్య రోజులు తరబడి రాకపోకలు నిలిచిపోవడంతో పాటు చుట్ట పక్కల గ్రామాల ప్రజలు నియోజకవర్గ కేంద్రానికి వెళ్లేందుకు సైతం తిప్పలు తప్పడంలేదు.

ఊటవాగు, కట్లేరు వంతెనలు అంతే..

రామన్నపాలెం, అడసర్లపాడు గ్రామాల మధ్య ఊటవాగుపై ఉన్న లో లెవల్ బ్రిడ్జితో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో పాటు ఆంధ్రాలో తిరుపూరు వెళ్లే వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కట్లేరుపై అడసర్లపాడు, కొండ్రుపాడు గ్రామల మధ్య ఉన్న లో లెవల్ వంతెన, రామన్నపాలెం, పాత కారాయిగూడెం గ్రామల మధ్య ఉన్న లో లెవల్ వంతెనలతో అవస్థలు తప్పడంలేదు. రైతులు పొలాలకు వెళ్లేందుకు సైతం ఇబ్బందులకు గురతున్నారు. హైలెవల్ వంతెనల నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి



కందుకూరు, దుద్దెపూడి గ్రామాల మధ్య ఉన్న ఉప్పు వాగు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి. ప్రతీ ఏటా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.
– మట్టా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ, దుద్దెపూడి

రైతులకు ఇబ్బందులు..



రామన్నపాలెం గ్రామంలో కట్లేరు వాగుపై ఉన్న లో లెవల్ బ్రిడ్జిలతో వాగు అవతలి వైపు పొలాలున్న రైతులు ఇబ్బందులు పడుతూ పెనుబల్లి మండలంలోకి చిన్నమ్మగూడెం మీదుగా వాగు పక్కన ఉన్న పొలంలోకి రావాల్సి వస్తోంది. ఊటవాగుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
– కుప్పిరెడ్డి సీతారెడ్డి, రామన్నపాలెం

విద్యుత్ అంతరాయాలకు చెక్..

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్

వైరా: వైరా సబ్‌స్టేషన్ పరిధిలో నూతనంగా నిర్మించిన 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్‌ను గురువారం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. లైన్‌ను చార్జ్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కుర్నవల్లి, కొణిజర్ల పరిధిలో విద్యుత్ అంతరాయాలను అరికట్టేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, బొళ్ల గంగారావు, పమ్మి అశోక్, బీడీకే రత్నం, డి.రాజశేఖర్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పక పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఏడీఈ అనురాధ, ఏఈ అనూష సిబ్బంది

ఎర్రుపాలెం: వర్షాకాలం సీజన్‌లో రైతులు విద్యుత్ వాడకంలో తప్పక జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ ఏడీఈ అనురాధ, ఏఈ జి.అనూష అన్నారు. ఈ మేరకు మండలంలోని తెల్లపాలెం గ్రామంలో గురువారం విద్యుత్ శాఖాధికారులు పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ రత్నాకర్, లైన్‌మెన్ నారాయణరెడ్డి, ఏఎల్ఎం వంశీ, తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్

ఏ ఊరో.. కనుక్కోండి చూద్దాం



ఖమ్మం-సత్తుపల్లి జాతీయ రహదారిపై వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగాయి. వివిధ రకాల మొక్కలు పెరిగి జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన బోర్డు కూడా కన్పించకుండా అల్లుకుపోయాయి. కొద్దిగా మాత్రమే వెంకటగిరి అనే బోర్డు కన్పిస్తోంది. ఇలాగే ఉంటే ఈ కాస్త బోర్డు కూడా పూర్తిగా కన్పించకుండా పోయే ప్రమాదం ఉంది. దీంతో ఇక్కడకు వచ్చే సరికి ఇదే ఏ ఊరు తెలియక వాహనదారులు తికమక పడుతున్నారు. తల్లాడకు మూడు కిలో మీటర్ల దూరంలోనే ఇలా రోడ్డు వెంట దట్టంగా చెట్లు పెరిగి బోర్డు కన్పించకుండా పోయిన సంబంధిత ఆర్అండ్‌బీ శాఖా వారు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు స్పందించి పిచ్చి చెట్లను తొలగించి జాతీయ రహదారి పక్కను బోర్డులు కన్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– తల్లాడ

ప్రశ్నించాల్సిన అధికారి : చేవెళ్ల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బీ జేఈ, సత్తుపల్లి
సెల్ నంబర్ : 9346201908

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



వైరా: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మధిరలో..



చింతకానిలో..



వేంసూరు: మొక్కలు నాటుతున్న నాయకులు

వైరా: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వైరా అర్బన్ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ ఉపాధ్యాయ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు దుద్దుకూరి కార్తీక్, చింతనిప్పు రామారావు, పల్లపాటి వెంకటేష్, వల్లపు అనిల్‌కుమార్, వశిష్ట సింగ్, వాంకుడోత్ శ్రీను, రంగు రమేష్ ఉన్నారు.

మధిర: బీజేపీ మధిర కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, సేవా పక్షం పట్టణ కన్వీనర్ పాపట్ల రమేష్, కోకన్వీనర్ మర్సకట్ల స్వర్ణకర్, నాయకులు మీనుగు శంకర్, కరివేద గంగాధర్, ఏలూరి కృష్ణారావు, రామాంజనేయులు, విజయ్‌కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కొరిపల్లి శ్రీను, గోద మంగయ్య, చెన్నూరి నాగాచారి, బక్క సత్యమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లెవాడ స్వచ్ఛభారత్‌లో భాగంగా మొక్కలు నాటారు. నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, మావూరి రాఘునాథరెడ్డి, పాల సురేంద్రరెడ్డి, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

సత్తుపల్లిరూరల్: మండలపరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు విభాగాధిపతి కోటా రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం గెస్ట్ లెక్చరర్ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు 132/33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ తెలంగాణ టీఆర్ఏఎస్ఎస్‌సీఓ వై.విజయ్‌చరణ్ సబ్‌స్టేషన్ గురించి వివరించారు. సబ్‌స్టేషన్ నిర్మాణం, మెయింటెనెన్స్ అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు మరిన్ని మెలుకువలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంపై..



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణమాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సుచరిత, ఐసీడీఎస్ సీడీపీఓ బాల త్రిపుర సుందరి దేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరిత, షేక్. బీజాన్బీ, శ్రీలక్ష్మి తదితరులున్నారు.

రైల్వే గేట్‌మెన్ మృతి



సర్దార్ (ఫైల్)

కారేపల్లి: కారేపల్లి మసీదు సెంటర్‌కు చెందిన రైల్వే గేట్‌మెన్ షేక్ సర్దార్(58) అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో గురువారం మృతి చెందారు. కారేపల్లిలోని(2కేకే) ఇల్లెందు రైల్వేగేటు గేట్‌మెన్‌లో విధులు నిర్వర్తించే సర్దార్ అందరికీ చిరపరిచితుడు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన మృతిపై పలువురు సంతాపం తెలిపారు. కాగా, సర్దార్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

పొంగిన పగిడేరు..



కొణిజర్ల: మండలంలోని మల్లుపల్లి కొణిజర్ల గ్రామాల మధ్య, లాలాపురం తీగలబంజర గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పగిడేరు వాగు బుధవారం రాత్రి ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి పొంగింది. దీంతో మల్లుపల్లి రామనరసయ్య నగర్ గ్రామాలకు, పల్లిపాడు మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెళ్లేందుకు రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు తెల్లవారుజామునుంచే పల్లిపాడు సెంటర్‌లో ట్రాక్టర్ అడ్డుపెట్టి వాహనాలను దారి మళ్లించారు. ఉదయం 10 వరకు వరద ప్రవాహం తగ్గిపోవడంతో యథావిధిగా రాకపోకలు సాగాయి.

కొనసాగుతున్న బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఐదో రోజైన గురువారం అట్ల బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా మహిళలు పూలతో బతుకమ్మలను తయారు చేసి, ఆటపాటలతో సందడి చేశారు. అట్లు, దోశలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం చెరువులు, వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: బతుకమ్మ పోటీల్లో మిస్ట్ కళాశాల విద్యార్థులు



తల్లాడ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అమ్మవారికి అఖండ పూజలు

విజయదశమిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు గురువారం నాలుగో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరులో..



చింతకాని: మత్కేపల్లిలో..



పెనుబల్లిలో..



సత్తుపల్లిలో..



బోనకల్‌లో..



కొణిజర్లలో..



కల్లూరురూరల్: మారెమ్మతల్లి ఆలయంలో..



ముదిగొండ: వల్లభిలో..



కారేపల్లిలో..

కాల్వ ఇలా.. నీరు పారేదెలా?



వైరారూరల్: పేరుకుపోయిన చెట్లు, వ్యర్థాలు

- పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో అధ్వానంగా ఎన్నెస్పీ కాల్వలు





కొణిజర్లలో..

వైరారూరల్/ కొణిజర్ల: మండలంలోని రెబ్బవరం గ్రామంలోని ఎన్నెస్పీ మైనర్ కాలువ ఇరువైపులా చెట్లు, పలు రకాల వ్యర్థాలతో పేరుకపోయి నీరు పారేందుకు వీలులేకుండా అధ్వానంగా మారింది. బోనకల్ మండలం రాపల్లి మేజర్ కింద మైనర్ కాల్వగా ఉన్న ఈ కాల్వ రెబ్బవరం నుండి కొండకొడిమ వరకు ఉంది. ఈ కాల్వ కింద సుమారు 400 నుండి 500 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. అయితే రెబ్బవరం వద్ద ఈ ఎన్నెస్పీ కాల్వలు పలు రకాల చెట్లు, ముళ్ల పొదాలు, వ్యర్థాలు పేరుకపోయి నీరు పారేందుకు వీలు లేకుండా ఉంది. దీంతో ఆయకట్టు చివరి భూమి రైతులు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కొణిజర్ల మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ఎన్నెస్పీ వైరా మేజర్ కాల్వ పూర్తిగా కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిండి పోయి ఉంది. వైరా మేజర్‌కు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేసినా కూడా కాల్వ ఆయకట్టు కింది రైతులకు నీరు చేరడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కాల్వలో పేరుకుపోయిన పిచ్చి చెట్లు, వ్యర్థాలను తొలగించి నీరు పారేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.